## తెలంగాణ కరువు తెచ్చింది..

# కాంగ్రెస్ ప్రభుత్వమే

- మళ్ళీ ఆనాటి రోజులు తెచ్చిన రేవంత్ రెడ్డి.. - ఎరువుల కోసం లైన్లో చెప్పులు..చెట్టు కొమ్మలు..

- పోలీస్ పహారాలో ఎరువుల పంపిణీ.. - మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..



**పరకాల జులై 3 (ప్రజా జ్యోతి)**:శాబ్దాల కాంగ్రెస్ పాలనలో దండగైన వ్యవసాయం పదేళ్ల కేసీఆర్ పాలనలో పండుగైందని మళ్ళీ ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో దండగైందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలపై వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతును రాజు చేయడమే లక్ష్యంగా తెలంగాణ తోలి ముఖ్యమంతి కేసీఆర్ పాలన కొనసాగించారు.దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ ఏడాదిన్నర కాలం నుండి రైతుల నడ్డివిరిచేలా పరిపాలన సాగిస్తున్నదని విమర్శించారు.

మిగతా 5లో...

ప్రజాజ్యోతి

వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

శుక్రవారం 04-07-2025 పేజీలు : 5

# పాఠ్య పుస్తకాలు అందేదెన్నడో..?



**వరంగల్, జూలై 3 :** జిల్లాలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో పాఠ్య పుస్తకాలు అందక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే విద్యార్థులకు అందాల్సిన ఇంటర్ పాఠ్య పుస్తకాలు కస్తూర్బా విద్యాలయాల్లో ఇప్పటి వరకు అందలేదు. విద్యార్థినులు చదివేందుకు, అధ్యాపకులు బోధించే పాఠాలు అర్థమయ్యేందుకు పాఠ్య పుస్తకాలు కీలకం. ఈనెల ఒకటో తేదీ నుంచి కళాశాలల్లో తరగతులు ప్రారంభం కాగా, పుస్తకాలు లేక ఏ పాఠం విన్నామో, ఏం చదవాలో, రాయాలో అర్థం కాక విద్యార్థులు అయోమయానికి గురవుతున్నారు.

మిగతా 5లో...

## చిన్న కాళేశ్వరం భూ సర్వే అడ్డుకున్న

# మహాదేవపూర్ రైతులు

### సబ్ కలెక్టర్ కలిసిన ఫలితం శూన్యం




**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూలై 3 (ప్రజా జ్యోతి)**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు భూ సర్వే నిర్వహించడానికి వచ్చిన అధికారులను మహాదేవపూర్ గ్రామ రైతులు అడ్డుకున్నారు. మా ప్రాంతానికి అవసరం లేకుండా భూ సర్వే నిర్వహించడం ప్రజా వ్యతిరేకతను పట్టించుకోకపోవడం ప్రజలకు ఏదైతే అవసరం ఉందో దాన్ని చేయకుండా పనికిరాని చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు మా భూములను నాశనం చేస్తుంటే ఇక్కడున్న నాయకులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం చాలా బాధాకరమని ఇప్పటికైనా మా రైతుల సమస్యను పరిష్కరించాలని మా ఆవేదనను ప్రభుత్వం పరిగణములోకి తీసుకోవాలని మాకు ఈ ప్రాంతంలో ఈ సర్వే వద్దు అని మోరో పెట్టుకున్న వింటలేరని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. సర్వే చేస్తున్న అధికారులతో వాగ్వాదం చేస్తూ అయ్యా విలువైన మా భూములు నష్టపోతుంటే కనీసం మా వాదనను కూడా వినకపోవడం చాలా దుర్మార్గమని ఈ ప్రాంతంలో సుమారుగా 200 మంది రైతులు ఏకతాటి మీద అడ్డుకోగా అధికారులు కనీసం పట్టించుకోకుండా నష్టం చేయాలని చూస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు సబ్ కలెక్టర్ ను కలిసి మాట్లాడిన మా చేతిలో ఏమీ లేదని చెప్పడంతో నిరాశకు గురయ్యామని వాపోయారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూములకు నష్టం వాటిల్లకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.



# హైదరాబాదులో కాంగ్రెస్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**-టీపీసీసీ ఉపాధ్యక్షులు ఝాన్సీ రాజేందర్ రెడ్డి**

**పాలకుర్తి జులై 03/ ప్రజా జ్యోతి/**

హైదరాబాదులోని ఎల్బి స్టేడియంలో నిర్వహించే జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే బహిరంగ సభను విజయవంతం చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలో టిపిసిసి ఉపాధ్యక్షులు ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా దుద్దిల్ల శ్రీను బాబు, పల్లె శ్రీనివాస్ గౌడ్ లతో కలసి ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ జాతీయ నాయకుడు ఖర్గే సభ మన రాష్ట్రానికి, పార్టీ భవిష్యత్తుకు ఎంతో కీలకమైందని, ఒక సభ మాత్రమే కాదని ప్రజలతో మమేకమయ్యే మహా సమ్మేళణానికి ప్రతి గ్రామం నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హైదరాబాద్‌కు చేరుకొని సభను విజయ వంతం చేయాలని తెలిపారు. గ్రామ మండల స్థాయిలో సమన్వయ కమిటీలు నాయకులు, యువజన, మహిళా కార్యకర్తలు సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ బలోపేతానికి ఇది ఒక ట్రైలర్ లాంటి సభ. ఖర్గే నాయకత్వంలో రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు రాష్ట్రంలో



గడ్డకట్టిన రాజకీయ వాతావరణాన్ని కాంగ్రెస్ మళ్లీ కదిలించనుందని ప్రతి కార్యకర్త తనవంతు కృషి చేయాలని తెలిపారు. పార్టీ పునర్ని ర్మాణానికి ఖర్గే నాయకత్వాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే వేదికాని అన్నారు. నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఓపెన్ స్కూల్ పది,ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

**గణపురం ప్రజాజ్యోతి జులై 03:** ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా అందిస్తున్న పదవ తరగతి, ఇంటర్ మీడియట్ కోర్సుల్లో 2025-26 విద్యా సంవత్సరంలో ప్రవేశాలు పొందెందుకు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ఈనెల 12వ తేదీ వరకు అవకాశం ఉందని మండల కేంద్రంలోని శాంతినికేతన్ ఉన్నత పాఠశాల ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ పసునూటి రవి తెలిపారు. ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా పొందిన అర్హత పత్రాలు మిగతా అన్ని బోర్డులు అందిస్తున్న అర్హత పత్రా లకు సమానమని ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 994956 8522 సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

## దశ దిన కార్యక్రమానికి హాజరై పరామర్శించిన

# కెటిఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగాని మనోహార్

**గణపురం ప్రజాజ్యోతి జులై 03:**

భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం లక్ష్మరెడ్డి పల్లిఇటివల కాలంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తాపడి మరణించిన గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి గ్రామనికి చెందిన ఒద్దుల రాంరెడ్డి కుటుంబసభ్యులను పరమర్శించి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన వారి కుటుంబసభ్యులకి మనోధైర్తం కల్పించిన బిఅర్ఎస్ పార్టి వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ముఖ్యఅనుచరులు కెటిఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగాని మనోహార్ ఈ కార్యక్రమంలో కెటిఆర్ సేన రాష్ట్ర ప్రదాన కార్యదర్శి శిలం స్వామి, భూపాలపల్లి జిల్లా కెటిఆర్ సేన అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి ,వరంగల్ జిల్లా అధ్యక్షులు మైనాల నరేష్ ,మహబుబాబాద్ జిల్లా అధ్యక్షులు తరుణ్ నాయక్ ,నియొజకవర్గ అధ్యక్షులు పిన్నింటి మణిదీప్ రావు జిల్లా ప్రదాన



కార్యదర్శి ఆశోక్ ,సోషల్ మిడియా ఇంచార్జ్ దేవేందర్ పటేల్ ,మండల అధ్యక్షులు తిరపతి,రాకేశ్ ,దిలీప్ ,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే

# సభను విజయవంతం చేయాలి

**– కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రేపాక రాజేందర్..**

**గణపురం ప్రజాజ్యోతి జులై 03:**

జులై 4న శుక్రవారం రోజున గ్రామస్థాయి నేతలతో హైదరాబాద్ లోని ఎల్బి స్టేడియంలో ఏర్పాటు చేయబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని గణపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేపాక రాజేందర్ పిలుపునిచ్చారు.

ఎల్బి స్టేడియంలో జరిగే భారీ బహిరంగ సభను గ్రామ స్థాయి డివిజన్ స్థాయి కార్యకర్తలతో నేరుగా మాట్లాడాలని ఆలోచనతో నిర్వహించ తలపెట్టిన సభకు ఎఐసిసి అధ్యక్షుడు శ్రీ మల్లికార్జున్ ఖర్గే ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని, ఆ సభను విజయవంతం చేయాలని మండలం గ్రామాల నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# ప్లాస్టిక్ కవర్లు వద్దు.. బట్ట సంచులే ముద్దు

**- ఏవివి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భుజంగ రెడ్డి**




**వరంగల్ సిటీ, జూలై3(ప్రజాజ్యోతి):**

అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగుల నివారణ దినోత్సవం సందర్భంగా నగరంలోని ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం ప్లాస్టిక్ బ్యాగులు వద్దు గుడ్డ సంచులు మరియు టిఫిన్ బాక్స్ లే ముద్దు అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భుజేందర్ రెడ్డి మరియు పోగ్రామ్ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం 90 మైక్రాల కన్నా తక్కువ మందం గల సింగల్ యూస్ ప్లాస్టిక్ బ్యాగ్స్ ను ఎప్పుడో బ్యాన్ చేసిందని కానీ ఇప్పటికీ అది చలామణిలో ఉన్నాయని తెలిపారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్ల వల్ల పర్యావరణం ముఖ్యంగా కాలువలు, చెరువులు, నదులు కలుషితమవుతున్నాయని అలాగే భూమి ఇతర జంతువులకు కూడా నష్టం వాటిల్లుతుందని, దీనికోసం ప్రతి ఒక్కరూ విధిగా బట్ట సంచులు మరియు ఇతర సామాగ్రి తీసుకెళ్లి ప్లాస్టిక్ బ్యాగులను వాడటం మానేయాలని తద్వారా పర్యావరణ పరిరక్షణకు మేలు చేసిన వారు అవుతారని అన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం నడుము బిగించాలని ముఖ్యంగా వాలంటీర్లను చుట్టుపక్కల వారికి అవగాహన కల్పించాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భుజంగ రెడ్డి మరియు కోడిమాల శ్రీనివాసరావు పోగ్రామ్ అధికారి విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఎస్ అనిత ,సంజీవ ,నవీన్, సంధ్య రాణి ,రమాదేవి, శ్రీకాంత్, సీనియర్ వాలంటీర్లు దేవిశ్రీప్రసాద్, సాకేత్, క్రాంతి ,సాత్విక్, చిరంజీవి మరియు ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ను కలిసిన దివ్యంగ నాయకులు



**వరంగల్ సిటీ, జూలై 3 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సమస్యలపై తెలంగాణ స్టేట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్ (టిఎస్ఆర్టిసి) మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ను తెలంగాణ వికలాంగుల సంఘం నాయకులు గురువారం కలిశారు. ఈ సందర్భంగా ఆర్టీసీలో వికలాంగులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, సంబంధిత వికలాంగుల సమస్యలు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేనిఫెస్టో చెప్పిన విధంగా వికలాంగులకు అన్ని రకాల ఆర్టీసీ బస్సులలో ఉచిత రవాణా మహిళల మాదిరిగా కల్పించాలి. వికలాంగులకు కేటాయించిన సీట్లు వారికే ఇచ్చే విధంగా డ్రైవర్, కండక్టర్ బాధ్యత వహించాలని ఆదేశాలివ్వాలి. ఆర్టీసీలో వికలాంగులకు 4శాతం అనుకూలమైన ఉద్యోగాలు గుర్తించి భర్తీ చేయాలి. ఆర్టీసీ వాణిజ్య దుకాణాల్లో, టెండర్లలో వికలాంగులకు 5శాతం రిజర్వేషన్లు, నామినేటెడ్ ప్రత్యేక అవకాశాలు కల్పించాలి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అన్ని బస్ స్టేషన్లలో సదుపాయాలను వికలాంగులకు అనుకూలంగా మార్చాలని విజ్ఞప్తి చేశారు. అన్ని సమస్యలు విన్న ఎండి సజ్జనార్ త్వరలో ప్రభుత్వంతో చర్చించి పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో జవాబ్ టివి చీఫ్ ఎడిటర్ నల్గొండ శ్రీను, టీవీహెచ్ఎస్ఎస్ అధ్యక్షులు గుత్తికొండ కిరణ్, సంఘ నాయకులు నాగరాజు, ఎండి అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## జులై 9 నుండి దేశవ్యాప్తంగా కార్మికుల సమ్మె

**- మేజర్ గ్రామపంచాయతీ**

**కార్యదర్శికి సమ్మె నోటీస్ అందించిన కార్మికులు**



**వెంకటాపురం,జులై 03 (ప్రజాజ్యోతి) :**కేంద్ర,రాష్ట్ర కార్మిక సంఘాలు,స్వాతంత్ర ఫెడరేషన్,అసోసియేషన్ ల జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ పిలుపుమేరకు 2025 జులై 9న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో పాల్గొంటున్నామని వెంకటాపురం మండల గ్రామ పంచాయతీ కార్మికులు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో అలాగే మేజర్ గ్రామపంచాయతీ సెక్రటరీ ప్రవీణ్ కు సమ్మె నోటిస్ అందించారు.శతాబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక త్యాగాలు,పోరాటాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలలోని 29 చట్టాలను రద్దుచేసి నాలుగో లేబర్ కోడలుగా తీసుకువచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయాణిస్తుందని అన్నారు.కోడ్స్ సోమల జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరం అవుతుంది.కార్మికుల సమిష్టి బేరసారాల శక్తి నిర్వీర్యం చేయబడుతుంది.ఉద్యోగ భద్రత,ఉపాధి కోల్పోతారు.కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయబడుతుంది అని కార్మిక సంఘాలు భావించాయని తెలిపారు.దేశంలోని పరిస్థితినంతటిని సమీక్షించిన కేంద్ర కార్మిక సంఘాలు,ఫెడరేషన్లు,అసోసియేషన్ లు 2025 మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయి.ఈ నేపథ్యంలో దేశంలో జరిగిన కొన్ని సంఘటనలను దృష్టిలో ఉంచుకొని మే 20న జరగాల్సిన సమ్మెను జూలై 9 కి మార్చడం జరిగిందని తెలిపారు.జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను తెలంగాణ రాష్ట్రంలోనూ అమలు చేసి సమ్మెలో పాల్గొనాలని కార్మిక సంఘాలు నిర్ణయించాయి.చట్ట వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడుల అమలను తక్షణమే రద్దు చేయాలని,స్థానిక సంస్థలకు నిధులు కేటాయించాలని,కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్రంలోని గ్రామపంచాయతీ కార్మికులందరూ పాల్గొంటామని తెలియజేశారు.పారిశ్రామిక వివాదాల చట్టం 1947 లోని సెక్షన్-22 సబ్ సెక్షన్(1)ని అనుసరించి ఈ సమ్మె నోటీసులు అందిస్తున్నామని తెలిపారు.సమ్మెకు సంబంధించిన కొన్ని డిమాండ్స్ నాలుగు లేబర్ కోడల అమలును రద్దు చేయాలి.ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి.స్థానిక సంస్థలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించాలి.పంచాయతీ సిబ్బందిని కూడా రెండవ పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలి.ఉద్యోగ భద్రత కల్పించాలి.ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలి.పిఎఫ్,ఈఎస్ఐ చట్టాలను అమలు చేయాలి.కనీస వేతనం 26వేలుగా నిర్ణయించాలి.గ్రామపంచాయతీ సిబ్బందికి బకాయిలు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలి.జీవో నెంబర్ 51ని సవరించాలి.మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి.పాత కేటగిరలన్నింటిని కొనసాగించాలి.కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలి.అర్హులైన సిబ్బందికి ప్రమోషన్లు ఇవ్వాలి.పంచాయతీ సిబ్బందికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు.ఇన్సూరెన్స్ రూ.10 లక్షలు చెల్లించాలి.అనారోగ్యానికి గురైన,చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలి.

## విలేకరి మాడ నర్సయ్య ను పరామర్శించిన టిడబ్ల్యూజేఎఫ్ నేతలు...

**హనుమకొండ, జూలై 3 (ప్రజా జ్యోతి) :**ఇటివల ప్రమాదవశాత్తు గాయపడిన హనుమకొండ టివి-5 విలేఖరి మాడ నర్సయ్యను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజెఎఫ్) హనుమకొండ జిల్లా అధ్యక్షులు టి.వి రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దామెర రాజేందర్ గురువారం ఆయన గృహంలో పరామర్శించారు. ఇటీవల హనుమకొండ పట్టణంలో ప్రమాదవశాత్తు గాయపడి గార్డియన్ హాస్పిటల్ లో చికిత్స పొందినట్లు తెలిపారు. వారి చేయి విరగడంతో డాక్టర్లు ఆపరేషన్ చేశారని, ఆయన ప్రస్తుతం హనుమకొండ స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలిపారు. మాడ నర్సయ్య త్వరగా కోలుకోవాలని టిడబ్ల్యూజేఎఫ్ ఆశాభావం వ్యక్తం చేస్తుందని పేర్కొన్నారు.



# అధికార పార్టీ నాయకులే ఇసుకాసూరులు

**-బిజెపి టేకుమట్ల మండలం అధ్యక్షుడు గుర్రపు నాగరాజు గౌడ్**



**టేకుమట్ల జులై 03 ప్రజాజ్యోతి న్యూస్:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలో అధికార పార్టీ నాయకులు ఇసుకాసూరులుగా మారారని,మండల బిజెపి అధ్యక్షులు గుర్రపు నాగరాజుగౌడ్ అన్నారు.వారు మాట్లాడుతూ మండల శివారులోని మానేరు వాగులో గర్మిళ్లపల్లి గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో, దేవాలయాల నిర్మాణాల పేరుతో రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా జెసిబిల సహాయంతో ఇసుకను తోడేస్తున్నారని, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూనే..అధికార పార్టీ నాయకుల ఇసుక మాఫియాకు వత్తాసు పలుకుతున్నాడని అన్నారు.గురువారం ఆయన గర్మిళ్లపల్లి గ్రామంలో అక్రమంగా ఇసుకను డంప్ చేసిన స్థలాన్ని పరిశీలించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి అధికార పార్టీ నాయకులు ఇసుక మాఫియా ముఠాగా ఏర్పడి యథేచ్ఛగా ఇసుకను మానేరు వాగు నుండి తరలిస్తూ గ్రామంలో ఒకచోట డంప్ చేసి..రాత్రిపూట పట్టణాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇసుకను అక్రమంగా పట్టణాలకు తరలిస్తున్నప్పటికీ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుండడం ఏమిటని ఆయన ప్రశ్నించారు.అధికార పార్టీ నాయకులకు ఒక రూల్.. సామాన్య ప్రజానీకానికి మరో రూల్ వర్తిస్తుందా? అని ఆయన నిలదీశారు. సహజ వనరుల దోపిడిని అధికార పార్టీ నాయకులు ప్రోత్సహిస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.సంబంధిత అధికారులు స్పందించి ఇసుక డంప్ ను సీజ్ చేసి..అక్రమంగా ఇసుకను డంపు చేసిన అధికార పార్టీ నాయకునిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఇప్పటికైనా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పందించి ఇసుక అక్రమ దందాను అరికట్టకపోతే బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని నాగరాజు గౌడ్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బండారి సమ్మయ్య,జిల్లా నాయకులు బట్టల మొగిలి,మండల ఉపాధ్యక్షుడు సంద ప్రభాకర్,ఆళ్ల మల్లయ్య,గమ్మిళ్ళపల్లి బూత్ అధ్యక్షుడు కానగంటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారం మహాజాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**- వసతుల సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**- మేడారంలో చేపట్టే పనులను శాశ్వతంగా నిలిచేలా ఉండాలి**

**- పక్కాప్రణాళికతో ముందుకు వెళ్ళాలి**

**- కమిటీ క్షేత్ర స్థాయిలో పరిశీలించి మాస్టర్ ప్లాన్ నివేదిక సమర్పించాలి**

**- రాష్ట్ర ఎండోమెంట్స్ ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్యర్**



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**
రెండేళ్ళకొకసారి జరిగే మేడారం మహాజాతర సందర్భంగా చేపడుతున్న పనులు శ్వాశతంగా నిలిచేలా పనులు పూర్తి చేయాలని,ప్రతి జాతరకు వందల కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తూ పనులు చేపడుతున్నామని తెలంగాణ ఎండోమెంట్ ప్రధాన కార్యదర్శి శైలజ రామయ్యర్ అన్నారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం ఐటీడీఏ గెస్ట్ హౌస్ సమావేశ మందిరంలో గురువారం తెలంగాణ రాష్ట్ర ఎండోమెంట్స్ ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్యర్,ములుగు జిల్లా కలెక్టర్ దివాకర,అడ్వైజర్ గోవిందహరిలతో కలిసి శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర-2026పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. మేడారం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా సౌకర్యాల ఏర్పాటు కొరకు స్టూడియో వన్ ఆర్కిటెక్టర్ రూపొందించిన మాస్టర్ ప్లాన్ పై క్షేత్రస్థాయిలో పరిశీలన,పూజారులు, అధికారులతో చర్చించుటకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.మేడారం వచ్చే భక్తుల సౌకర్యార్థం చేపట్టే పనుల మాస్టర్ ప్లాన్ నివేదికను కమిటీ క్షేత్ర స్థాయిలో పరిశీలించి,పక్కా ప్రణాళికలతో రూపొందించాలని అన్నారు. కోటిన్నర భక్తులు హాజరయ్యే నాలుగు రోజుల జాతరకు జిల్లా యంత్రాంగం తగిన ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలని,గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు.ప్రతి జాతరకు కోట్ల రూపాయలతో పనులు చేపడుతున్నమని,ప్రతి పనిని నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. అంతుముందు జంపన్న వాగు,చిలుకలగుట్ట, కన్నెపల్లిలోని సారలమ్మ దేవాలయంను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ములుగు జిల్లా కలెక్టర్ దివాకర, ఎండోమెంట్ అడ్వైజర్ గోవిందాహరితో కలిసి మేడారంలోని శ్రీ సమ్మక్క - సారలమ్మ వన దేవతలను దర్శించుకోగా సమ్మక్క - సారలమ్మ పూజారులు డోలు వాయిద్యాలతో స్వాగతం పలికి గద్దెలపైకి తోడుకొని వెళ్లారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జీ,సంపత్ రావు,ఆర్డీఓ వెంకటేష్,ఐటిడిఏ ఏపిఓ వసంత రావు,ఈఓ వీర స్వామి,పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గారావు, పూజారులు,సంబంధిత అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రారంభమైన విజయోస్తు 2.0 పక్కాగా కార్యాచరణ

**పాఠశాలకు సంబంధించిన అన్ని అంశాలను ఆన్లైన్ లో నమోదు చేయాలి : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి, జూలై 03 (ప్రజాజ్యోతి) :** 2025-26 విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో బడిబాట నమోదు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్ పంపిణీ, అకాడమిక్ క్యాలెండర్, పదవ తరగతి అయిపోయిన విద్యార్థులు ఇంటర్మీడియట్ లో చేరడం, ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్ష లకై ముందస్తు కార్యాచరణ తదితర అంశాల మీద అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డిఈఓ లతో కలిసి ఎమ్.ఈ.ఓ, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి భవిష్యత్ ఉపాధ్యాయుల మీద ఆధార పడి ఉన్నదన్నారు. విద్యార్థులు ప్రతీ రోజూ పాఠశాల కి వచ్చేలా రెగ్యులర్ గా మానటరింగ్ చేసి ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. టీచర్స్ ల అటెండెన్స్ కి సంబందించి ప్రతీ రోజూ నివేదిక సమర్పించాలన్నారు. అత్యవసరం ఉంటేనే టీచర్ లు లీవ్ పెట్టాలని పాఠ్యంశాల బోధన కి ఇబ్బంది కలగకుండ లీవ్ మేనేజ్మెంట్ చేసుకోవాలన్నారు.

మధ్యాహ్న భోజనం మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని స్పష్టం చేశారు. ఏ విద్యార్థి సీజనల్ వ్యాధులు బారిన పడకుండా శానిటేషన్ పక్కాగా ఉండాలని ప్రతీ స్కూల్ పరిశుభ్రం గా ఉండాలన్నారు. కిచెన్ రూమ్ కూడా నీట్ గా ఉండాలని వంట కి ఉపయోగించే నీరు శుభ్రంగా ఉండాలన్నారు. కూరగాయలను కూడా ఒకటికి రెండు సార్లు కడిగి వంటకు వాడాలన్నారు. కొత్తగా అడ్మిషన్ గా తీసుకున్న విద్యార్థులు ముందు బెంచ్ లో కూర్చునేలా చేయాలనీ ఏబిసి క్యాటగిరి ని పాటించాలన్నారు. పదవ తరగతి విద్యార్థి ఇంటర్మీడియట్ లో చేరేలా మనటారింగ్ చేయాలన్నారు. జులై 10 వ తేదీ లోపు ఏ విద్యార్థి ఏ కాలేజ్ లో జాయిన్ అయ్యారో దానికి సంబంధించిన నివేదిక ఇవ్వాలన్నారు. అలాగే పదవ తరగతి పరీక్ష లకై ముందస్తు కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. పాఠశాల స్థాయి నుంచే కేరిర్ గైడన్స్ ఉండాలని బాలికలకి, బాలుర లకు క్రీడలలో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సాహం ఇవ్వాలన్నారు. ప్రతీ పాఠశాలలలో కనీసం 3 సోక్ పిట్స్ నిర్మించాలన్నారు. వన మహోత్సవం కార్యక్రమం లో భాగం గా అన్ని పాఠశాల లలో మొక్కలను నాటాలన్నారు. నషా ముక్త భారత్ భాగంగా హైస్కూల్ విద్యార్థుల మీద ఫోకస్ పెట్టాలన్నారు. వారి బ్యాగ్ లను ఎప్పటికప్పుడు చెక్ చేయాలన్నారు. మండల వారిగా మ్యాపింగ్ చేసుకుని అవసరం ఉన్న వాళ్ళని హాస్టల్లో జాయిన్ చేపించాలన్నారు. అంగన్వాడీ పాఠశాలలో బోధన తీరు మెరుగు పడాలన్నారు. ఈ సమావేశంలో వివిధ విభాగాల కోఆర్డినేటర్లు, అన్ని పాఠశాలల కేజీవిబీ, మాడల్ స్కూల్ హెడ్ మాస్టర్ లు పాల్గొన్నారు.

## ఏకు శ్రీవాణి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం :ఎమ్మెల్యే రేవూరి






**పరకాల జులై 3 (ప్రజా జ్యోతి) :** పరకాల మండలం మల్లక్కపేట గ్రామం శివారులో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల వసతి గృహంను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సందర్శించారు.గత మూడు రోజుల క్రితం బాలికల వసతి గృహంలో ఉరివేసుకొని బలవన్మరణం చెందిన ఏకు శ్రీవాణి మృతి గల కారణాలను పాఠశాల ఉపాధ్యాయులను నుండి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగాఎమ్మెల్యేమాట్లాడుతూ.అనుకోనిసంఘటనజరగడంబాధాకరమని,పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ చేసి లోపాలని గుర్తించి ఇందుకు కారణమైన వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండ, ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామన్నారు.అనంతరం శ్రీవాణి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబసభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ప్రభుత్వ పాఠశాలల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**-ఎస్ఎఫ్ఐ నాయకుల డిమాండ్.**



**పరకాల జులై 3 (ప్రజా జ్యోతి) :** ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ స్కూలు పర్యటన చేయడం జరిగింది. ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మల్లారెడ్డి పల్లె స్కూల్ లో విద్యార్థులు 50 మందికి పైగా ఉన్నారు విద్యార్థులకు రూమ్స్ లేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు విద్యార్థులకు వెంటనే నూతన బిల్డింగ్ నిర్మించాలి అదేవిధంగా రాజీ పేట ప్రైమర్ స్కూల్లో ఒకే రూమ్ ఉండడం వల్ల విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారు వెంటనే క్లాస్ రూమ్స్ ఏర్పాటు చేయాలి అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూమ్స్ సరిపడం లేదు వెంటనే నూతన బిల్డింగ్ నిర్మించాలి పరకాల పట్టణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం అన్నం తిన్న తర్వాత కనీసం వాటర్ సౌకర్యం లేదు వెంటనే సమస్యలు పరిష్కరించాలి పరకాల ఎంఈఓ వెంటనే స్పందించి ప్రభుత్వ పాఠశాల సమస్యలు పరిష్కరించాలిలేదంటే రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలో ఉద్యమాలు చేపడతాం ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ పట్టణ కార్యదర్శి కోగీల సాయి తేజ పట్టణ ఉపాధ్యక్షుడు యశ్వంత్ పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాలకు బస్సులు నడపాలి

**- ప్రధాన రహదారిపై సిపిఐ(ఎం)ఆధ్వర్యంలో రాస్తారోకో**




వెంకటాపురం,జులై 03 (ప్రజాజ్యోతి) :ములుగు జిల్లా వెంకటాపురం మండలం బస్సులు సరిగా నడవక ఉద్యోగస్తులు,విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని,నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి పనులు పూర్తయ్యేదాక మండల కేంద్రం నుండి ఎదిర రాళ్లవాగు వరకు బస్సు సౌకర్యం కల్పించాలని భద్రాచలం-వెంకటాపురం ప్రధాన రహదారిపై కంకల వాగు వద్ద సిపిఐ(ఎం)పార్టీ ఆధ్వర్యంలో గురువారం రాస్తారోకో చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఐ(ఎం)మండల కార్యదర్శి గ్యానం వాసు మాట్లాడుతూ..ఎదిరవద్ద రాళ్ళవాగుపై నిర్మించిన వంతెన గడ్డర్ కుంగిపోయి నెలలు గడుస్తున్న వంతెన పనులు పూర్తి చేయకపోవడంతో గిరిజన గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.బ్రిడ్జి నిర్మాణం మరమతులు చేపట్టకుండా బ్రిడ్జి పక్క నుండి అధికారులు తాత్కాలిక రహదారి ఏర్పాటు చేశారు.ఆ రహదారి చిన్నపాటి వర్షానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం నుంచి వస్తున్న ఇసుక లారీల కారణంగా బురదమయం అవుతుంది.దాంతో భద్రాచలం డిపో నుంచి వెంకటాపురం,వాజేడు మండలాలకు నడుస్తున్న ఆర్టీసీ బస్సులను అధికారులు నిలిపివేస్తున్నారన్నారు.దాని కారణంగా ఎదిర నుంచి వాజేడు జూనియర్ కాలేజీకి వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిధంగా వెంకటాపురం మండలం నుంచి ఎదిర వరకు ప్రతిరోజు గిరిజన గ్రామాల్లో విధులకు వెళ్లే ఉపాధ్యాయులు,ఉద్యోగస్తులు బస్సులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.గంటకు పైగా రాస్తారోకో నిర్వహించడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది.సంఘటన ప్రాంతానికి చేరుకున్న ఎస్సై తిరుపతి రావు వారికి నచ్చజెప్పి ప్రయత్నం చేశారు.డిపో మేనేజర్ తో ఫోన్లో మాట్లాడిన ఎస్సై వరంగల్ డిపో నుంచి వెంకటాపురం వస్తున్న బస్సులనైన ఎదిర వరకు పొడిగించేల చర్యలు తీసుకోవాలని డిపో మేనేజర్ కు వివరించారు.స్పందించిన డిపో మేనేజర్ రెండు రోజుల్లో బస్సులను నడిపేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో సిపిఐ(ఎం)పార్టీకి సంబంధించిన నాయకులు రాస్తారోకోను విరమించారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కట్ల నరసింహాచారి,చిట్టెం ఆదినారాయణ,కోకిల మాణిక్యం,బంటు పోషాలు, బోగట సాంబి,దర్రా ఆనంద్,మేస్త్రి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంటల భీమా అమలు చేసి రైతును ఆదుకోవాలి

**ఆర్డీవో కు వినతి పత్రం అందజేసిన వరికేల కిషన్ రావు.**



**పరకాల జులై 3 (ప్రజా జ్యోతి) :**రైతుల రక్షణ కొరకు పంటల బీమా అమలు చేసి వారి భద్రతకు తోడ్పడాలని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికేల కిషన్ రావు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం రైతులతో కలిసి పరకాల ఆర్డిఓ కే. నారాయణ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కిషన్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఖరీఫ్ పంటల సీజన్ ప్రారంభమైన ఇంతవరకు పంటల బీమా అమలు లేక రైతులు తీవ్ర నష్టపోతున్నారని అన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోతే రైతులు అప్పులు తీర్చలేక, యజమానికి కౌలు చెల్లించలేక, తదుపరి పంటలకు పెట్టుబడి లేకుండా, కుటుంబ ఖర్చులకు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఒకసారి పంట నష్టపోయిన రైతు తిరిగి స్థిర పడటానికి మూడు నాలుగు వంటకాలాల సమయం పడుతుందని, అలాంటి పరిస్థితుల్లో పంటల బీమా రైతుకు ఒక రక్షణ కవచంగా పనిచేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పంట రుణమాఫీ, రైతు భరోసా పథకాలతో రైతులకు మంచి సంకేతాలు పంపిందని, అదే స్ఫూర్తితో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో చేరి పంటల బీమా పథకాన్ని అమలు చేసి రైతుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చౌల రామారావు, రవీందర్ రఘు కానూరు వీరస్వామి రైతులు పాల్గొన్నారు.

# తెలంగాణ కరువు తెచ్చింది.. కాంగ్రెస్ ప్రభుత్వమే

**మళ్ళీ ఆనాటి రోజులు తెచ్చిన రేవంత్ రెడ్డి..**

**ఎరువుల కోసం లైన్లో చెప్పులు..చెట్టు కొమ్మలు..**

**పోలీస్ పహారాలో ఎరువుల పంపిణీ..**

**మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..**



**పరకాల జులై 3 (ప్రజా జ్యోతి)** :శాబ్దాల కాంగ్రెస్ పాలనలో దండగైన వ్యవసాయం పదేళ్ల కేసీఆర్ పాలనలో పండుగైందని మళ్ళీ ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో దండగైందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలపై వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతును రాజు చేయడమే లక్ష్యంగా తెలంగాణ తోలి ముఖ్యమంతి కేసీఆర్ పాలన కొనసాగించారు.దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ ఏడాదిన్నర కాలం నుండి రైతుల నడ్డివిరిచేలా పరిపాలన సాగిస్తున్నదని విమర్శించారు.రైతుభరోసా రెండు సార్లు ఎగ్గొట్టి, రైతుభీమా పక్కనపెట్టి, రుణమాఫీ తుంగలోతొక్కి, క్వింటాలుకు రూ.500 బోనస్ కు సున్నంపెట్టి, కళ్లాల్లో ధాన్యం కొనకుండా కనీళ్ళు పెట్టించి నేడు రైతులను సంబరాలు చేసుకోమంటారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేసీఆర్ పాలనలో రైతులకు కావాల్సిన విత్తనాలు,ఎరువులు కావాల్సినంత స్టాక్ అందుబాటులో ఉండేవి.మట్టిని నమ్ముకున్న రైతు కుటుంబాలకు రైతు ఎలా మృతిచెందిన రూ.5 లక్షల రైతుభీమాతో ధీమా నిచ్చి,వందశాతం పంటల కొనుగోళ్లతో వ్యవసాయానికిబరోసానిచ్చారు.నాణ్యమైన 24 గంటల విద్యుత్ సరఫర అందించిన ఘనత కేసీఆర్ ది. కానీ నేడు రేవంత్ రెడ్డి పాలనలో ఎరువులకు రైతులు పడిగాపులు కాస్తూ లైన్లో చెప్పులు..చెట్టుకొమ్మలు పెట్టె పరిస్థితి ఉంది.దేశానికే అన్నంపెట్టే రైతన్నలకు పోలీస్ పహారాలో ఎరువులు పంపిణీ చేస్తున్న చరిత్ర ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిది.రైతు అనేవారు వ్యవసాయం చేయాలా..ఎరువుల కోసం లైన్లో పడిగాపులు కాయలా అని ప్రశ్నించారు.సొసైటీల వద్ద ఒక రైతుకు 5 బస్తాల ఎరువులు కంటే ఎక్కువ ఇవ్వవద్దని కిందిస్థాయి అధికారులకు జిల్లా అధికారులు ఆదేశాలిస్తున్నారు.ఒకవేళ రైతులకు 5 బస్తాలకు ఎక్కువ ఇస్తే కేసులపాలై జైలుకు వెళ్తారని బెదిరిస్తున్న పరిస్థితి నేడు రేవంత్ రెడ్డి పాలనలో ఉంది.ఇప్పటికైనా ఈ అసమర్ధ ప్రభుత్వం కళ్లుతెరిచి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.లేకుంటే కాంగ్రెస్ మోసాలకు రైతుల చేతుల్లో గుణపాఠం తప్పదన్నారు

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు**

**జమ్మికుంట, జూలై03( ప్రజాజ్యోతి ):** వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గంద్రపల్లి గ్రామంలో గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు హుజురాబాద్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు.. ఈ వైద్య శిబిరంలో దగ్గు, జలుబు వంటి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న 21 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా విద్యాలయంలోని బాలికలకు డాక్టర్ చందు వ్యక్తి గత పరిశు భ్రత, పరిసరాల పరిశుభ్రత, రక్త హీనత వల్ల వచ్చే ఆరోగ్య సమస్యల గురించి, సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు, టైఫాయిడు, జాండిస్ మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధుల లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి క్లుప్తంగా బాలికలకు వివరించి చెప్పినారు. చేతుల పరిశుభ్రత గురించి మరియు హ్యాండ్ వాష్ చేసే పద్ధతులు గురించి తెలిపారు. బయటి తిను బండారాల జోలికి పోకుండా, మంచి పోషక పదార్థాలు తీసుకోవాలన్నారు. ఆకుకూరలు, పాలు, పండ్లు, గ్రుడ్లు తీసుకున్నట్లయితే రక్త హీనత రాకుండా ఉంటుంది అన్నారు. ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే గవర్నమెంట్ హాస్పిటల్ కి వచ్చి పరీక్షలు చేహించుకోవాలని బాలికలకు సూచించారు. వసతి గృహంలోని వంటగదిని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని,పాఠశాల ప్రాంగణంలో నీరు నిల్వ ఉండకుండా,పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ప్రిన్సిపాల్ కు సూచించారు.ఈ కార్యక్రమములో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ ఝాన్సీ,హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్,మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఇందిరా, సూపర్ వైజర్ కుసుమ కుమారిలు పాల్గొన్నారు.

## నేడు ఎల్బీ స్టేడియంలో నిర్వహించే ఖర్గే సభను విజయవంతం చేయాలి

**కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చిన ఎమ్మెల్యే రేవూరి**





**పరకాల జులై 3 (ప్రజా జ్యోతి) :**
జూలై 4న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరుగనున్న ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభను విజయవంతం చేయాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.గురువారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల మండలం %డ% పట్టణం,నడికూడ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో పరిశీలకులుగా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చీట్ల సత్యనారాయణ,రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి మోత్కూరి ధర్మారావు, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డి తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.జూలై 4న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరుగనున్న ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ మండల అధ్యక్షుల ఆత్మీయ సమ్మేళన బహిరంగ సభలో పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు.దేశంలోనే తొలిసారిగా గ్రామస్థాయి కాంగ్రెస్ అధ్యక్షులతో ఏఐసిసి అధ్యక్షుడు నేరుగా సమావేశం కానుండడం ఎంతో విశిష్టమైన ఘటనగా అని అన్నారు.సభకు హాజరయ్యే గ్రామ, మండల, నాయకులు సమన్వయంతో ముందుగానే రావాలనిసూచించారు.రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు.

## కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ మొక్కలను విదిగా నాటాలి

**– పరకాల శాసనసభ్యులు రేవూరి**





**దామెర జులై 3 (ప్రజా జ్యోతి) :**
గురువారం దామెర మండలం ఓగులాపూర్ గ్రామంలోని సైలని బాబా దర్గాలో అధికారులు,దర్గా పీఠాధిపతి హజ్రత్ పీర్ హాజి ముహమ్మద్ అబ్దుల్ హమీద్ షా మియ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి వన మహొూత్సవంలో భాగంగా మొక్కలను నాటారు. దర్గాలో ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటి,వాటిని సంరక్షించే బాధ్యత తీసుకొని, భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించాలన్నారు. మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని, వాతావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు విరివిరిగా చెట్లను పెంచాలన్నారు. వాతావరణం ఆహ్లాదకరంగా ఉండడానికి ప్రధాన కారణం పచ్చదనం అని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వనమహొూత్సవ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలన్నారు.మనందరం కలిసి ఈ బాధ్యతను నిర్వహిద్దాం , పచ్చని భవిష్యత్తును నిర్మిద్దాం అని అన్నారు.

## పాఠ్య పుస్తకాలు అందేదెన్నడో..?

**వరంగల్, జూలై 3 :** జిల్లాలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో పాఠ్య పుస్తకాలు అందక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే విద్యార్థులకు అందాల్సిన ఇంటర్ పాఠ్య పుస్తకాలు కస్తూర్బా విద్యాలయాల్లో ఇప్పటి వరకు అందలేదు. విద్యార్థినులు చదివేందుకు, అధ్యాపకులు బోధించే పాఠాలు అర్థమయ్యేందుకు పాఠ్య పుస్తకాలు కీలకం. ఈనెల ఒకటో తేదీ నుంచి కళాశాలల్లో తరగతులు ప్రారంభం కాగా, పుస్తకాలు లేక ఏ పాఠం విన్నామో, ఏం చదవాలో, రాయాలో అర్థం కాక విద్యార్థులు అయోమయానికి గురవుతున్నారు. జిల్లాలో 15 కేజీబీవీ కళాశాలల్లో ఇంటర్ విద్య కొనసాగుతోంది. ఇందులో 1,100 మంది ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులున్నారు.

**పాత పుస్తకాలతోనే సర్దుబాటు**

కేజీబీవీల్లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ, ఎంపీహెచ్‌డబ్ల్యూ, కంప్యూటర్ సైన్స్ కోర్సులు ప్రవేశపెట్టారు. ఆయా కోర్సుల్లో చేరిన విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందించాల్సి ఉంటుంది. అయితే ఇప్పటి వరకు ఒక్క పుస్తకం కూడా రాలేదు. దీంతో కొన్ని చోట్ల పాత పుస్తకాలను సర్దుబాటు చేశారు. ఒకరిద్దరికి కలిపి చదువుకొమ్మని అధ్యాపకులు చెబుతున్నారు.

**కొత్త కేజీబీవీల్లో మరిన్ని అవస్థలు..**

కొత్తగా ఇంటర్ ప్రవేశపెట్టిన కేజీబీవీల్లో పుస్తకాలు లేక బోధన ముందుకు సాగడం లేదు. సందేహాలు నివృత్తి చేసుకోలేని పరిస్థితిని విద్యార్థులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా మరో 120 కేజీబీవీలను ఇంటర్ వరకు అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో జగిత్యాల జిల్లాలో 16 కేజీబీవీలు ఉండగా ఏడు కేజీబీవీలు కళాశాలలుగా పనిచేస్తున్నాయి. వీటికి తోడు ప్రస్తుత విద్యా సంవత్సరం ఐదు పాఠశాలలు ఇంటర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ అయ్యాయి. దీంతో మొత్తం 12 కేజీబీవీలో ఇంటర్ విద్యా బోధన జరుగుతోంది.